తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## వేదవిజ్ఞానపీఠంలో వేడుకగా వీరగణపతి పూజలు

తిరుమల,సెప్టెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:



వందలాదిమంది విద్యార్థులకు వేదవిజ్ఞానాన్ని ప్రసాదిస్తున్న ధర్మగిరి విజ్ఞానపీఠం దేశంలోనే పురాతన విద్యాసంస్థల్లో ఒకటని, విద్యార్థులు తమవిద్యాసంస్థ గొప్ప చరిత్ర గురించి ముందుగా తెలుసుకోవాలని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, టిటిడి విశ్రాంత ఈఓ ఎల్‌వి సుబ్రమణ్యం పిలుపునిచ్చారు.శుక్రవారం మధ్యాహ్నం తిరుమలలోని ధర్మగిరి వేదవిజ్ఞానపీఠంలో గణేశ నవాహ్నిక ఉత్సవాల్లో టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి ఎల్‌వి సుబ్రమణ్యం వీరగణపతి ఉత్సవ పూజల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వాట్ నెక్స్ట్...!

## ఎమ్మెల్యే ఆదిమూలం కేసులో ఏం జరగనుంది!?

## -వైద్యపరీక్షల నివేదికలపై అంతర్మధనం !!

ప్రభాతవార్త–తిరుపతి:



సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కేసులో తదనంతరం పరిణామాలు ఏం జరగనున్నాయి!?బాధిత టిడిపి మహిళా నేత చేసిన ఆరోపణల్లో ఎంతవరకు వాస్తవాలు వెలుగుచూడనున్నా యి !అనేది ఇప్పుడు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే గాక రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠగా మారింది. అధికార ఎన్‌డిఎ కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులే గాక పార్టీల నేతలు, చివరకు కార్యకర్తలు, సత్యవేడు,తిరుపతి నియోజకవర్గాల ప్రజలు, అధికారం కోల్పోయిన వైసిపి నేతలు కూడా ఈ అంశంపై సీరియస్‌గా చర్చించుకోంటుండటం హాట్‌టాపిక్‌గా మారింది. మరోవైపు బాధిత సత్యవేడు టిడిపి మహిళ నేత తిరుపతిలోనిప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో చేయించుకున్న స్కానింగ్ ,రక్తనమూనాలు, విడిఆర్‌ఎల్ , గోళ్ళు, వెంట్రుకల నమూనాల వైద్యపరీక్షల శాంపిల్స్ రిపోర్టు నివేదికలు రావడానికి మరో వారం, పదిరోజులు పడుతుందని వైద్యవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో ఈ పదిరోజులు జరగనున్న పరిణామాలు ఏమిటనేది అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ మహిళ నేత వైద్యపరీక్షల ఫలితాలు సానుకూలంగా ఉంటే తదనంతరం ఏం జరుగుతుందనేది వైసిపి నేతలు, ప్రజాప్రతినిధులు ఉత్కంఠగా చూస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఎమ్మెల్యే స్థానం ఎంతో బాధ్యతతో, హుంధాతనంతో కూడుకుంది. నియోజకవర్గ ప్రజలను, పార్టీకి చెందిన నేతలు తన కుటుంబసభ్యుల్లా భావించి, వారితో మెలగాల్సిన ఆదిమూలం ఇలా తప్పిదాలు చేశారా?!అనే అనుమానాలు టిడిపి నేతల్లోనూ వ్యక్తమవుతున్నాయి. మరీ ఏకంగా గతంలో ఆయన వైసిపిలో ఉన్నపుడు కూడా ఇలాంటి ఆరోపణలు లేదని,పార్టీ మారి ఎన్నికల్లో ప్రజాశీస్సులు అందుకున్న ఆయన వ్యవహారం ఇలాంటిదా?అన్నట్లు కూడా కొందరు ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తుండటం కొసమెరుపు. మరీ సత్యవేడులో ఎమ్మెల్యేగా ఆయన ఎదుగుదలను సొంత టిడిపి నేతలే జీర్ణించుకోలేక హనీట్రాఫ్ చేయించారనేది కూడా ఆయన అనుచరులు, సామాజిక వర్గం నేతలు మండిపడుతున్నారు. మరీ ఏకంగా ఓ వర్గం ఆయనకు మద్దతుగా నిలిచి ప్రజలకు వాస్తవాలు చెప్పాలని కూడా ప్రణాళికలు సిద్ధంచేసుకుంటున్నారు. బాధిత మహిళ ఆరోపణలు చేసినట్లు ఎమ్మెల్యే ఆమెపట్ల అసభ్యకరంగా, లైంగిక వేధింపులకు గురిచేయడం, అత్యాచారం చేయడం వంటివి పాల్పడిఉంటే ఆమె వైద్యపరీక్షలకు రెండు దఫాలు నిరాకరించడం చివరకు పోలీసుల ప్రోద్భలంతో వైద్యపరీక్షలు చేసుకోవడం తెలిసిందే. ఇప్పుడు అటు అధికార ఎన్‌డిఎ కూటమి పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, వైసిపి నేతలు కూడా ఆదిమూలం అంశంపై హాట్‌హాట్‌గా చర్చించుకోవడం ప్రాధాన్యతగా మారింది. మరీ వైద్యపరీక్షల ఫలితాలు ఏం వస్తాయనేది పార్టీల కతీతంగా సామాన్యప్రజలు కూడా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో తీవ్ర గుండెపోటుకు గురై అపోలో ఆస్పత్రిలో వైద్యచికిత్సలనంతరం డిశ్చార్జి అయిన ఆదిమూలం పుత్తూరులోని తన నివాసానికి చేరుకున్నారు. ఆయనను కలిసిందుకు ఎవరినీ కూడా పోలీసులు అనుమతించకపోవడం మరో విశేషం. ఆయన ఇంటివద్ద బారికేడ్లు ఏర్పాటుచేసి , ఎవరినీ కలవనీయడం లేదు. దీనివెనుక ఎలాంటి పరిణామాలు ఉన్నా బాధిత మహిళ వైద్యపరీక్షల ఫలితాల నివేదిక ఆధారంగానే తదుపరి కేసు ముందుకు కదలనుందనేది విశ్వసనీయ సమాచారం. మరోవైపు ఇప్పటకే తిరుపతిలో బసచేసిన హోటల్‌లోని సిసిటివి ఫుటేజీలను,హార్డ్‌డిస్క్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. ఇందులో ఎంతవరకు వీరి ఇద్దరి కదలికలున్నాయనేది కూడా పోలీసులు వైద్యపరీక్షల ఫలితాలతోనే బయట పెట్టడానికి వీలుందనేది తెలుస్తోంది. మొత్తం మీద ఎమ్మెల్యేపై బాధిత మహిళా నేత చేసిన ఆరోపణలు నిజమో కాదో తేలాలంటే ఈ వైద్యపరీక్షల ఫలితాలే ఇప్పుడు కీలకంగా మారాయి.

# రహదారి..రక్తసిక్తం..



## మొగిలి ఘాట్‌లో..ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు లారీలు..ఆర్టీసీ బస్సు ఢీ.. ఏడుగురు దుర్మరణం

## 31 మందికి తీవ్రగాయాలు..

## ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ,ఎమ్మెల్యేలు







గంగవరం,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్‌లో బెంగళూరు,చెన్నై జాతీయ రహదారి రక్తసిక్తంగా మారింది.మొగిలి ఘాట్‌లో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఓ లారీ అతివేగంగా వచ్చి ఢీకొన్న ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా 31 మంది తీవ్రంగా గాయపడ్డారు.పలమనేరు డిఎస్పీ డేగల ప్రభాకర్ కథనం మేరకు వివరాలిలా..అలిపిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు తిరుపతి నుండి బెంగళూరుకు వెళ్తుండగా బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్‌లో బెంగళూరు చెన్నై జాతీయ రహదారిపై వస్తుండగా పలమనేరు వైపు నుండి చిత్తూరు వైపు వెళ్తున్న కమ్మిని తరలిస్తున్న లారీ వేగంగా,అజాగ్రత్తగా వచ్చి డీవైడర్‌ను ఢీకిట్టి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కమ్మీ తరలిస్తున్న లారీ ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో వెనకే గ్రానైట్‌తో వస్తున్న లారీ కూడా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో పాకాల మండలం కంబాలమిట్టకు చెందిన విజయమ్మ(53), మహారాష్ట్ర మహారాజ్‌గంజ్‌కు చెందిన హన్సికయాదవ్(6),తెలంగాణ రాష్ట్రం సిద్దిపేటకు చెందిన బాలరాజు(45), ఉత్తరప్రదేశ్ చిత్రాంజల్‌కు చెందిన సోనూకుమార్(31), చామంతిపురం తిరుపతి ఆర్టీసీ డ్రైవర్ మనోహరన్(56)లు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.రెండు మృతదేహాలకు సంబంధిచి వివరాలు తెలియాల్సి ఉంది.ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న బస్సు కండక్టర్ పాకాలకు చెందిన చిరంజీవి(45),శివ(40), రిక్కీ(25),జీడి నెల్లూరు సిగర్‌పల్లెకు చెందిన భాస్కర్‌రెడ్డి,ఒడిశకు చెందిన ప్రశాంత్(40),చెన్నైకు చెందిన శ్రీకాంత్(55),జ్యోష్న(30),రుత్తిక(3),లావణ్య(20),మంజులా(55), శ్రీనివాసులు(60),



సక్కుభాయ్(74),మురళీ(23),పద్మావతి(54),అమరనాథ్(40),మాలతీ(33),విష్ణు(29),రక్షిత(15),వెంకటరమణ(24),నేతాజీ(33),అక్రమ్(28),ముబారక్(27), సురేష్(5),వెంకటేష్(35), కళ్యాణ్(26),క్రిష్ణ(38) ఆస్మిత్‌యా దవ్(3) తదితరులు తీవ్రంగా గాయ పడ్డారు. విషయం తెలుసు కున్న డిఎస్పీ, పలమ నేరు, గంగవరం అర్బన్ సిఐలు ప్రసాద్, నరసింహరాజు సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను 108 వాహనాల్లో పలమ నేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మృత దేహాలను బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్,జిల్లా ఎస్పీ మణికంఠ చందవోలు,పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై అధికారు లను ఆరా తీశారు.అనంతరం పలమనేరు ప్రభుత్వ ఆసుప్రతిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరిశీలించి మెరుగైన వైద్యం కొరకు చిత్తూరు, తిరుపతి ఆసుపత్రులకు తరలించాల్సిందిగా వైద్యా ధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కోసం చర్యలు చేపడుతు న్నామని,సాంకేతిక పరిజ్ఞానంతో మొగిలి ఘాట్‌లో భవిష్యత్‌లో ప్రమాదాలు జరగకుండా ప్రణాళికలు రూపొందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి మాట్లాడుతూ ప్రమాదం జరగడం దురదృష్టకరమని, ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సైతం దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారని,బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుదని ఆయన తెలిపారు.

# గజవాహనంపై ఊరేగిన గజాననుడు



కాణిపాకం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి విఘ్ననాయకుడైన గణనాధుడు ఉభయదేవేరులతో కలసి గజవాహనంపై కాణిపాకం పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారికి గజవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం వన్నియర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. సాయంత్రం యాగశాలలో యాగమూర్తికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. తిరిగి రాత్రి అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చస్వాముల పూజలందుకున్న సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు గజవాహనంపై అధిరోహించి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్,ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, డిప్యూటీ ఈఓ కె.వాణి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, మాజీ సర్పంచ్ మదుసూధన్‌రావు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రవి, విఘ్నేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# వివాదాలకు దారితీస్తున్న కాలువనిర్మాణం

## అభివృద్ధిపేరిట ఎత్తుపెంచి అసంపూర్తిగా ఉన్న డ్రైనేజి పనులు.. కాలువల్లోపడి తరచూ ప్రజలకు గాయాలు





విద్యుత్‌స్తంభాలు అలాగే వదిలేసి డ్రైనేజిని నిర్మించిన దృశ్యం, డ్రైనేజిలో చెత్తచెదారంతో నిలిచిపోయిన మురుగునీరు.

పెద్దపంజాణి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

గత ప్రభుత్వహయాంలో అభివృద్ధిపేరిట చేపట్టిన ఓ డ్రైనేజికాలువనిర్మాణం గ్రామంలో వివాధాలకు దారితీస్తోంది. ఇందుకుగల కారణం ఏంటంటే అవసరమైనమేరఎత్తుకంటే ఈ డ్రైనేజికాలువఎత్తును ఇళ్ళపునాదులకంటే ఎక్కువపెంచి నిర్మించడమేకారణం.ఈ సంఘటనకు సంబందించి వివరాలిలా ఉన్నాయి..మండలంలోని కోగిలేరుపంచాయతీ పరిధిలోని బసవరాజుకండ్రిగ గ్రామంలో గత వైకాపా పాలనలో గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సుమారు 20లక్షల నిధులు పంచాయతీకి మంజూరైనాయి.అయితే ఈ నిధుల్లో బసవరాజుకండ్రిగ గ్రామంలో ఉన్న డ్రైనేజీలనుకాస్త అవసంలేకున్నా తొలగించేసి అప్పట్లో అధికారపార్టీనేతలు,కాంట్రాక్టరు నూతన డ్రైనేజి నిర్మాణం ప్రారంభించారు. గ్రామంలోఉన్న పాతడ్రైనేజీని తొలగింపజేసి ఆస్థానంలో సిసిరోడ్డు,ఇళ్ళపునాదులకంటే అధికెత్తులో డ్రైనేజీలను నిర్మించారు.అదికూడా అసంపూర్తిగా వదిలేశారు.ఇలా ఈ అసంపూర్తి డ్రైనేజి విద్యుత్‌స్తంబాలు ఉన్న చోటుకూడా అలాగే వదిలేశారు.ఈ నేపథ్యంలో కాలువపక్కన నివాసగృహాలు ఉన్న ప్రజలు రోడ్డుపైకి రావాలంటే తీవ్రఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికే పలువురు వృద్దులు,చిన్నపిల్లలుసైతం ఈకాలువల్లోపడి తలకుబలంగా తగిలి కుట్లువేసుకుని కాళ్ళుచేతులు విరొగొట్టుకున్న సంఘటనలు చోటుచేసుకున్నాయి.అయితే కాలువను తొలగించి తక్కువఎత్తులోనిర్మించాలని గ్రామస్థులుకోరితే అధికారయంత్రాంగం పట్టించుకోవడంలేదని బాధితులు పేర్కొన్నారు.ఈ విషయంగా అడిగితే రాజకీయవత్తిళ్ళతో ప్రశ్నించినవారిపై కేసులుపెట్టడం జరుగుతోంది.పచ్చటిగ్రామంలో ఓ డ్రైనేజీకాలువ తెచ్చినతంటాతో గ్రామస్థులు కేసులు ఎదుర్కోవలసిన దురదృష్టం నెలకొంది జిల్లాఉన్నతఅధికారులు స్పందించి వివాదాలకు కారణమైన అసంపూర్తిగా డ్రైనేజికాలువనుతొలగించి ఆస్థానంలో తక్కువఎత్తులో ప్రజలసౌకర్యార్థం డ్రైనేజిని నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.మరి ఉన్నతాధికారులు ఈ విషయంగా ఎలాంటిచర్యలు చేపడతారో వేచిచూడాలి.

## పోలేరమ్మ అమ్మవారికి

# స్వర్ణ పాదాలు తయారుచేయిస్తాం

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



వెంకటగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి పోలేరమ్మ అమ్మవారికి బంగారంతో పాదాలు తయారుచేయిస్తానని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కరపత్రాలు, వాల్ పోస్టర్లను మంత్రి ఆనం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ వెంకటగిరి పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ పండుగగా అత్యంత వైభవంగా నిర్వహించడానికి కోటి రూపాయిలు నిధులను మంజూరు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. వెంకటగిరిలో పోలేరమ్మ జాతర మహోత్సవం ఈ నెల 22వ తేది నుండి 26వ తేది వరకు నిర్వహించడానికి కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో దేవాదాయ శాఖ పరిధిలోని దేవాలయాలలో ఉత్సవాలకు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించే విషయాన్ని త్వరలో నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. వెంకటగిరిలో గత సంవత్సరం పోలేరమ్మ వారి ఉత్సవాలలో స్వర్ణాభరణాలను తయారు చేసి అమ్మవారికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం శ్రీ పోలేరమ్మ వారికి స్వర్ణపాదాలు చేయించడానికి కమిటీ వారు నిర్ణయించారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, కమిటీ సభ్యుల సహకారంతో అమ్మవారి జాతరను విజయవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ పోలేరమ్మ జాతరను తాను పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండి విజయవంతంగా చేశానని తెలిపారు. జాతరను సాంప్రదాయపరంగా అందరి సహాయ సహాకారాలతో నిర్వహిస్తామని తెలిపారు. నెల్లూరు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, వెంకటగిరి పోలేరమ్మ తల్లి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసురెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వర రావు, నాయకులు రమణారెడ్డి, సత్యనారాయణ, తాండవ చంద్రారెడ్డి, గంగాధర్, మురళి, విశ్వనాథం, వెంకటముని, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని

# అందరూ సమిష్టిగా కలిసి నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని అందరూ సమిష్టిగా కలిసి డా.ఎస్. వెంకటేశ్వర్ వైద్య, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా శిశు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో సమ మాట్లాడుతూ ఈ నెల 17వ తేది జాతీయ సులిపురుగుల నిర్మూలన చేయాలని సూచించారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం, శౌచాలయ శుభ్రంగా కడుక్కోవడం ద్వారా పరిశుభ్రతను పాటించడం ద్వారా నులిపురుగుల భారిన పడకకుండా నివారించవచ్చుని తెలిపారు. జాల్లా వ్యాప్తంగా పిల్లలు, కిశోర బాలల కడుపులో నులి పురుగులు, నిర్మూలించడానికి ఉచితంగా ఆల్బెంబజోల్ 400 మిల్లీ గ్రాముల చప్పరించే మాత్రలను 15వ తేది సంబంధిత విద్యా సంస్థలకు అందేలా సరఫరా చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 493608 మంది ... అంగన్‌వాడి కేంద్రాల్లో 98405 మంది, ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ...ల నందు 315915 మంది, ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ మీడియట్ ...యట పిల్లలు 4765 మంది ఉన్నారని అందరికీ ఆల్బెండజోల్ 400 ...త్రలను అందేలా చూడాలని డిఎంహెచ్ఓ పర్యవేక్షణ చేయాలని ... పిల్లలకు సగం మాత్ర 200 ఎంజి, 2 – 19 సంవత్సరం పిల్లలకు ... మింగించాలని తెలిపారు. కాన్ఫిరెన్స్‌లో డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీహరి, ప్రాజెక్టు అధికారిని డాక్టర్ పద్మావతి, మహిళా శిశు సంక్షేమ శాఖ ... శేఖర్, ఎస్సి సంక్షేమశాఖ అధికారి చెన్నయ్యఅధికారులు పాల్గొన్నారు.

# శ్రీ-కాళ-హస్తిలకు శాస్త్రోక్తంగా పవిత్ర పూజలు







శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం నుంచి పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో భరద్వాజ మహర్షి ఉత్సవాన్ని చక్కగా అలంకరించారు. ఆయనతో పాటు శ్రీ-కాళ-హస్తి ఉత్సవ విగ్రహాలను కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు అలంకార గురుకుల్ అలంకరించారు. మొదటి పూజలు శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతుల చే ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్ సంకల్పం చేయించారు. ఆలయాధికారులు,శాసనసభ్యుని కుటుంబసభ్యులు హాజరు కాగా ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామి నాథన్ శాస్త్రోక్తంగా స్థానిక ఆచార వ్యవహారాల మేరకు హోమాలు,పూజలు నిర్వహించారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా అభిషేక గురుకుల్ స్వామినాథన్ పూజలు అభిషేకాలు జరిపారు.

## భక్తులకు దర్శనమిచ్చిన భరద్వాజ మహర్షి

### భరద్వాజమహర్షి గ్రామోత్సవం:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో పవిత్రోత్సవాలను ప్రతి ఏడాది నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది శుక్రవారం నుంచి పవిత్రోత్సవాల నిర్వహణకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఉదయం గ్రామోత్సవం జరిపారు. ఆలయ వంశ పారంపర్యకులైన ఎస్ఎంకె బాబూ గురుకుల్ ఇంటి వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయ అనువంశిక ఆలయ ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ సారధ్యంలో పౌరోహితులు అర్ధగిరి స్వామి నిర్వహించారు. ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, అర్చకులు శ్రీనివాస గురుకుల్, తేజస్వామి, గోవింద్‌స్వామి, ఆలయ ఇఓ ఎన్‌వియస్ ఎన్ మూర్తి డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఆలయ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, ఎఇఓ లోకేష్‌రెడ్డి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి, మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, రంగినేని చెంచయ్యనాయుడు,కన్నలి ప్రతాప్, మిన్నల్‌రవి,అశ్వద్ధామ, వంకాలయ సిద్దులయ్య,మిన్నల్ రవి, నాగమల్లి దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు 1.50లక్షల విరాళం



**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు పిలుపు మేరకు విజయవాడ వరద బాధితుల కోసం కుప్పం మర్చంట్ అసోసియేషన్, ఎఫ్ఎంసిజి అసోసియేషన్ తరపున రూ 1.50లక్షల చెక్కును కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, సలహాదారు నరేష్ చారికి దాతలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సోమశేఖర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, ఎఫ్ఎంసిజి అసోసియేషన్ అధ్యక్షుడు శివదేవర్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్ , సంఘం నేత ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ద్రవిడ వర్సిటీ ఉద్యోగులు తమ ఒక రోజు వేతనాన్ని వరద బాధితుల కోసం అందిస్తామని వర్సిటీ విసి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్‌లను కలసి లేఖ అందించారు. బోధనేతర సిబ్బంది యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు కుమార్, చంద్రశేఖర్, ఆర్ముగం పాల్గొన్నారు.

## నాయకల్ సుంకన్నకు డాక్టరేట్ ప్రదానం



**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** కుప్పం ద్రవిడ వర్సిటీలో గ్రంథాలయ సమాచార శాస్త్ర శాఖలో పరిశోధక విద్యార్థి నాయకల్ సుంకన్నకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి నాగేశ్వరరావు తెలిపారు. డా॥ అవినేని కిషోర్ పర్యవేక్షణలో చిత్తూరు జిల్లాలో పరిశోధకులకు సోషియల్ మీడియాతో కలిగే ఉపయోగాలు అనే అంశంపై ఈయన పరిశోధన పత్రం అందజేశారన్నారు. ఇదే అంశంపై నాయకల్ సుంకన్న పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు.డాక్టరేట్ పొందిన సుంకన్నను స్కాలర్లు, అధ్యాపకులు అభినందించారు.

## టువీలర్లు ఢీ..ఇద్దరి పరిస్థితి విషమం

శాంతిపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



కుప్పం – పలమనేరు జాతీయ రహదారిలోని శాంతిపురంలో బాలాజీ కళ్యాణ మండపం వద్ద రెండు టువీలర్లు ఢీకొన్న సంఘటనలో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. మొరసనపల్లి పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం (35) టువీలర్‌లో రోడ్డుదాటుతుండగా గుడుపల్లె మండలం శెట్టిపల్లికి చెందిన నరేష్ (38) కుప్పం వైపు నుంచి టువీలర్‌లో వస్తూ సుబ్రమణ్యం టువీలర్‌ను ఢీకొన్నాడు. దీంతో ఇద్దరికి తీవ్రగాయాలై పరిస్థితి విషమంగా మారింది. పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన బెంగళూరుకు తరలించారు. రాళ్లబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పైపాళ్యంలో నూతనంగా సిసి రోడ్ల నిర్మాణం

**కుప్పంరూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** మండలంలోని పైపాళ్యం పంచాయతీలో నూతనంగా సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. పంచాయతీలో సుమారు 35లక్షలతో నూతనంగా సిసి రోడ్లను నిర్మించనున్నారు. శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులను సలహాదారు నరేష్‌చారి, మాజీ ఎంపిపి చౌడప్ప, మాజీ సర్పంచ్ వల్లెప్ప తదితరులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు దౌలత్, స్వామి, పైపాళ్యం దేశం నేతలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలి

పెద్దపంజాణి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

గ్రామాల్లో బాల్యవివాహాల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఇందిరాప్రియదర్శిని కోరారు.శుక్రవారం రాయలపేట జెడ్పీహైస్కూల్‌లో ఐసిడిఎస్,వైద్యశాఖ వారిచే బాలికలకు అవసరమైన పౌష్టికఆహారం కార్యక్రమాన్ని పౌష్టిక ఆహారమాసోత్సవాల్లో భాగంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాలికలకు అంగన్వాడికేంద్రాలద్వారా ప్రభుత్వం ఉచితంగా పౌష్టిక ఆహారం అందిస్తుందన్నారు.అలాగే బాలికల తల్లిదండ్రులు తమకుమార్తెలను 21ఏళ్ళు నిండినతరువాతే వివాహాలు జరిపించాలన్నారు.విద్యార్థునులు విద్యపైమక్కువ చూపాలని తద్వారా ఉన్నతశిఖరాలు అధిరోహించాలని ఆమెసూచించారు.సమాజంలో బాలికలపట్ల జరుగుతున్న అఘాత్యాలను గమనిస్తూ బాలికలు ఆత్మరక్షణకు సంబంధించి తగుశిక్షణ తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద ఉపాధ్యాయినిఉపాధ్యాయులు,అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలువల్లో పూడిక తీసేందుకు నెల్లూరు నుంచి కార్మికుల రాక

**కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త** కుప్పం మున్సిపల్ పరిధిలోని ప్రధాన కాలువల్లో పూడిక తీయించేందుకు గాను మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి ముప్పై మంది కార్మికులను రప్పించారు. ఇదివరకు పట్టణంలో పదిహేను రోజులుగా జెసిబి, హిటాచీ వాహనాతో కాలువల్లో పూడిక తీసే పనులు నిర్వహిస్తున్నారు. అయితే కొన్ని కాలువల్లో యంత్రాల ద్వారా పూడిక తీసేందుకు వీల్లేని నేపథ్యంలో ఆత్మకూరు పట్టణంనుంచి వచ్చిన కార్మికుల ద్వారా పట్టణంలోని అన్ని ప్రధాన కాలువల్లో పూడిక తీసే పనులు ప్రారంభించారు. స్థానిక బస్టాండు వద్ద గల ప్రధాన కాలువ వద్ద పనులను కమీషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్లు జాకీర్, సురేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 16 నుంచి చౌడేపల్లి మీదుగా విజయవాడకు

-డిపో మేనేజర్ సుధాకరయ్య



**పుంగనూరు, సెప్టెంబరు 13 ప్రభాతవార్త :** విజయవాడకు నడపుతున్న సూపర్ లగ్జరీబస్సును ఈనెల 16 నుంచి చౌడేపల్లి,సోమల,సదుం తిరుపతిల మీదుగా నిర్వహించడానికి రాష్ట్రశాఖాధికారులు దిశానిర్దేశం చేశారని డిపోమేనేజర్ సుధాకరయ్య తెలిపారు. ఇదివరకు ఈసర్వీసు మదనపల్లి,పీలేరు మీదుగా నడుస్తుండగా నష్టంవాటిల్లుతుండడంతో చౌడేపల్లి మీదుగా నిర్వహణకు సూచించారన్నారు. ఈబస్సు నిత్యం పుంగనూరు నుంచి సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం తొమ్మిది గంటలకు విజయవాడ చేరుతుందన్నారు.ఈ సర్వీసు అదేరోజు సాయంత్రం ఏడుగంటలకు విజయవాడలో బయలుదేరి మరుసటి రోజు ఉదయం తొమ్మిదికి పుంగనూరు చేరుతుందన్నారు. కాగా ఇదేరోజు డిపోలో నిర్వహించిన పుంగనూరు –కలికిరి,పుంగనూరు ముళబాగిల్ రూట్లలో పుంగనూరు డిపో బస్సులలో ప్రయాణించి టిక్కెట్ల ద్వారా విజేతలయిన అనూషా, శ్రీలతలకు ఆయన బహుమతులందించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్ సంధ్య,ట్రాఫిక్, గ్యారేజి,డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## 24 మందిపై కేసులు నమోదు

సదుం,సెప్టెంబరు13ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం మండల పరిదిలోని పాలమందలో జరిగిన ఘర్షణల్లో 24 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్షావలి తెలిపారు. పాలమంద పంచాయతీ పెద్దూరుకు చెందిన రమేష్, మునీంద్రలు గత కొంత కాలంగా ఘర్షణ పడుతున్నారు. ఈక్రమంలో ఇరు పార్టీలను పోలీసు స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయితే ఈనెల 11వ తేదీన ఇరు వర్గాలు స్థానిక చెరువుకట్టపై ఎదురు పడి ఘర్షణ చెందారు. ఇందులో పలువురుకి కత్తిపోట్లు కాగా పలువురికి గాయాలైనాయి. వారిని సదుం, పీలేరు ప్రభుత్వ వైద్యశాలలకు తీసుకుపోయి చికిత్సలు అందిస్తున్నారు. ఈఘటనలకు సంబందించి రమేష్ ఫిర్యాదు మేరకు పెద్దూరు నివాసి మునేంద్రతో పాటు 12 మందిపై కేసు నమోదు చేశారు. అదేవిదంగా మునేంద్ర పిర్యాదుతో రమేష్‌తో పాటు 12 మందిపై కేసులు నమోదు చేశారు. ఈఘటనా స్థలిని చౌడేపల్లె సీఐ రాంభూపాల్ సందర్శించారు. గ్రామంలో పోలీసు పికెట్ ను ఏర్పాటు చేశారు.

## పేదరిక నిర్మూలనే వికసిత్ ఏపీ లక్ష్యం

వెదురుకుప్పం,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ రూపకల్పన చేశారని అవగాహ పొందాలని పెరుమాళ్ళపల్లె సర్పంచ్ బండి శశిఆనంద రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెరుమాళ్ళపల్లె సచివాలయంలో శుక్రవారం సర్పంచ్ అధ్యక్షతన అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి తీసుకురావలనే లక్ష్యంగా వికసిత్ ఏపీ విజన్ 2047 తయారు చేశారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధి, ఆహార శుద్ధి పరిశ్రమలకు రాష్ట్రంను కేంద్రం చేయడం, ప్రకృతి వ్యవసాయ అభివృద్ధి, డిజిటలైజేషన్, పట్టణ, గ్రామీణ ప్రాంతాల వ్యత్యాసలను తగ్గించడం, అమరావతి, విశాఖపట్టణంను సాంకేంతిక రంగాల కేంద్రంగా తీర్చిద్దిడం వంటి లక్ష్యాలతో రూపకల్పన చేశారని గ్రామస్థాయిలో అందరు అవగాహనతో ముందుకు వెళ్ళడం వలన లక్ష్యం సాధించడం సాధ్యమవుతుందని అవగాహన కల్పించడం చేస్తున్నారని వివరించారు. తదనుగుణంగా గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపకల్పన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ధనలక్ష్మీ, ఉప సర్పంచ్ పద్మనాభ రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంత రెడ్డి, వార్డు సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, మోహన్, బుజ్జిమ్మ,చిన్నమ్మాయి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలసిన కుప్పం తెదేపా నేతలు

కుప్పం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడును కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత గోపీనాథ్, ఇతర నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. సచివాల యంలో ముఖ్య మంత్రిని వారు కలిశారు. ఈసందర్భంగా కుప్పం లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రాజకీయ పరిస్థి తులపై సిఎం చంద్రబాబునాయుడు వారిని అడిగి తెలుసుకున్నారు. కుప్పం నుంచి విజయవాడ వరద బాధితుల సహాయార్థం విస్తృతంగా విరాళాలు సేకరించాలని సూచించారు. పార్టీలో అందరూ సమన్వయంతో కలసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. సిఎంను కలసిన వారిలో కౌన్సిలర్ సోమశేఖర్, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, మాజీ గంగమ్మ గుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర పాల్గొన్నారు.

## రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

కుప్పంరూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

సాయిమాతా సేవా ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, బెంగళూరు శంకర కంటి ఆస్పత్రి వారిచే ఈనెల 15న ఆదివారం కుప్పం బాలుర హైస్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు తెలిపారు. కంటి జబ్బులతో బాధపడే వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9391833999నెంబరును సంప్రదించాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పాకాల లయన్స్ క్లబ్ వారిచే అల్పాహార వితరణ

**పాకాల, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త** పాకాల స్థానిక పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం రోజున పంచాయితీ పారిశుధ్య సిబ్బందికి పాకాల లయన్స్ క్లబ్ వారిచే పాకాల పంచాయితీ ప్రెసిడెంట్ కె. కస్తూరి ఆధ్వర్యంలో గుండ్లపల్లి ఆంజనేయుడు కుమార్తె భావన పుట్టినరోజు సందర్భంగా అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కెవన్ తులసీరామన్, ఎం. కుప్పు స్వామి నాయుడు, పి. భాస్కర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కలెక్టరును కలిసిన ఏపియుజెడబ్ల్యు నూతన కమిటీ ప్రతినిధులు



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** చిత్తూరుప్రెస్‌క్లబ్ నూతన కమిటీ సభ్యులు శుక్రవారం జిల్లా కలెక్టరు సుమిత్‌కుమార్‌ను మర్యాదపూర్వంగా కలసి దుశ్శాలువతో సత్కరించారు. జర్నలిస్టుల పిల్లలు దదువుతున్న కార్పొరేట్ పాఠశాలలో 50శాతం ఫీజు రాయితీని అందించాలని కలెక్టరుకు వినతి చేయగా, విద్యాశాఖాధికారులతో చర్చించి తగు చర్యలు చేపడుతామని భరోసా కల్పించారు. అనంతరం కమిటీ ప్రతినిధులు జిల్లా ఎస్పీ మణికంఠచందోల్, జాయింట్‌కలెక్టరు విద్యాధరి, డిఆర్ఓ పుల్లయ్య, డిపిఆర్ఓ పద్మజలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అలాగే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు లోకనాథ, సహాయ కార్యదర్శి అశోక్‌కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రమేష్‌బాబు,కార్యదర్శి కాళేశ్వర్‌రెడ్డి, కోశాధికారి అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు పవన్‌కుమార్, శివకుమార్, సహాయ కార్యదర్శులు నవీన్, దొరై, ఈసి మెంబర్లు సిపిరావు, శివ, రామక్రిష్ణ, బాల,చంద్ర, అయ్యప్పనాయుడు, చంద్రశేఖర్‌లతో పాటు సభ్యులు జయకర్, సీనియర్ జర్నలిస్టులు సుభాష్‌బాబు, మూర్తి పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్‌పై వర్క్‌షాపు

చిత్తూరురూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:

విజయం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు శుక్రవారం కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, 21వ శతాబ్దపు సామర్థాలపై ఒక రోజు వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా విజయం గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అకడమిక్ డైరెక్టరు శైలజ తేజోమూర్తి విద్యార్థుల అకడమిక్ ఎదుగుదలకు, వ్యక్తిగత ఎదుదుదలకు అవసరమైన కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాముఖ్యత, అలాగే సంస్థ అందించే కమ్యూనికేషన్, సౌకర్యాల అవశ్యకత గురించి వివరించారు. కాగా ఈ వర్క్‌షాపుకు వివిధ సంస్థలకు చెందిన ఫ్యాకల్టీలు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ మోడ్‌లో పాల్గొన్నారు.

## సావిత్రమ్మ మహిళా కళాశాలలో హిందీ దివస్ వేడుకలు



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** చిత్తూరు పట్టణం, సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల నందు శుక్రవారం హిందీ దివస్ వేడుకలను హిందీశాఖాధ్యక్షులు డా.ఎస్.షమ్స్ అక్తర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ప్రిన్సిపాల్ కె. మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న హిందీ దివస్‌ను జరుపుకొంటారని,భారత దేశంలో హిందీభాషను గౌరవించడానికి, ప్రోత్సహించడానికి అంకితం చేయబడిన రోజని గుర్తుచేసారు. అలాగే పాఠశాలలు, కళాశాలలలో విద్యార్థులు హిందీని ఉపయోగించేందుకు, దాని సాహిత్య వారసత్వాన్ని అభినందించడానికి ప్రోత్సహించడానికి చర్యలు, వ్యాసరచన పోటీలు, సెమినార్‌లు నిర్వహిస్తారన్నారు. అలాగే డా.షమ్స్ అక్తర్ హిందీ భాష ప్రాధాన్యత, విద్యా ఉద్యోగఅవకాశాల గురించి విద్యార్థినులకు వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖాధ్యక్షులు డా. జి, ఉషారాణి, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

చౌడేపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మానసిక ఉల్లాసం, శరీరదారుఢ్యానికి క్రీడలు అవసరమని ఎంఇఓ కేశవరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డిలన్నారు. స్థానిక ఉన్నతపాఠశాల ఆవరణంలో ఎస్‌జిఎఫ్‌ఐలో భాగంగా మండస్థాయి క్రీడా పోటీలు జరిగాయి. మండలంలో గల 9ఉన్నతపాఠశాలల నుంచి 300మంది విద్యార్థులకు ఖోఖో, చెస్, యోగా, వాలీబాల్, షటిల్‌బ్యాట్మింటన్ వంటి వాటిలో పోటీలు నిర్వహించారు. విద్యాకమిటీ ఛేర్మన్ సుధాకర్, ఉపాధ్యాయులు మురళి, సుధాకర్, ఈశ్వర్, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఉపాధి పథకం ద్వారా రూ.2.60 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదలు

దక్కిలి, ఆగస్టు13,ప్రభాతవార్త



దక్కిలి మండలంలో ఈ ఏడాది ఉపాధి హమీ పథకం ద్వారా పలు రకాల అభివృద్ధి పనులు 27 గ్రామ పంచాయతీల్లో అమలు చేసేందుకు తగు ప్రణాళికలను అధికారులు సిద్ధం చేస్తున్నారు.ఇటీవల మండలంలోని అన్నీ గ్రామ పంచాయితీ కేంద్రాల్లో 5టీమ్‌లుగా ఏర్పడి సభలు నిర్వహించారు.ఈ సభల్లో ప్రజలు ఉంచి పలు రకాలకు సంబంధించి అర్జీలు తీసుకున్నారు. ఇందులో భాగంగా రూ.2 కోట్ల పనులు పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలకు సంబందించిన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇక గ్రామాల్లో గోకులాలకు సంబందించిన షెడ్డులు నిర్మాణాలకు సంబంధించి రూ.60 లక్షలు పనులు చేపట్టేందుకు శాఖాపరంగా ఉపాధి హమీ పథకం సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

## తిన్నెలపూడి పిఎసిఎస్‌లో మహాజన సభ సమావేశం

కోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



కోటలోని తిన్నెలపూడి పిఎసిఎస్‌లో శుక్రవారం మహాజన సభ సమావేశం జరిగింది. సమావేశానికి మండల మాజీ అధ్యక్షుడు గుర్రం అశోక్‌కుమార్, సొసైటీ మాజీ డైరెక్టర్ కేతంరెడ్డి సురేంద్రరెడ్డి, శ్యాం సుందర్, బ్యాంకు మేనేజర్ సాయికేశవరాం, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, మాజీ సిఇఓ వెంకటనరసరాజు, ఊనుగుంటపాలెం సిఇఓ శ్రీనివాసులురెడ్డి, కొత్తపాలెం సిఇఓ గోపి, సిద్ధవరం సిఇఓ శ్రీనివాసులు, తిన్నె లపూడి సిఇఓ శ్రీనివాసులు (శీనయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఇఓ శ్రీనివాసులు మాట్లాడుతూ కంప్యూటరీకరణ అయినందున రైతులు భూముల వివరాలను కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

## 17 నుంచి స్వఛ్ఛతాహి సేవ విజయవంతం చేయండి

– జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

కోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

స్వఛ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కోరారు. శుక్రవారం ఆయన వర్చువల్ విధానంలో మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. స్వఛ్ఛతాహి సేవా కార్యక్రమాలను పెద్దఎత్తున గ్రామాల్లో చేపట్టాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం, శ్రమదానం ద్వారా చెరువులు, కుంటల వద్ద వ్యర్థ పదార్థాలు తొలగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పంచాయతీల్లో స్వఛ్ఛతాహి సేవ కార్యక్రమాలు, శ్రమదాన కార్యక్రమాలు చేపట్టాలని, మెగా శుభ్రత డ్రైవ్ నిర్వహించాలని కోరారు. స్వఛ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## నల్లపరెడ్డి వినోద్‌రెడ్డికి లైన్‌క్లియర్

– టిడిపిలో చేరిక ఇక లాంఛనమే

కోట, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రటరి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఈ నెల 26వ తేదీలోగా వైసీపీ గుడ్‌బై చెప్పి పచ్చకండువా ధరించనున్నారు. నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి వైసీపీ ఓటమి తర్వాత టిడిపిలో చేరాలని ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయితే కొందరు మండల స్థాయి నాయకులు వ్యతిరేకిస్తూ వస్తున్నట్లు తెలిసింది. దీంతో తెలుగుదేశం పార్టీలో అతిరథ మహారథులైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జేసీ సోదరులు, స్థానిక ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ తదితరుల సహకారంతో మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ నెలలో అధికారికంగా తెలుగుదేశంలో చేరనున్నట్లుఆయన సన్నిహితులు తెలిపారు. వినోద్‌కుమార్‌రెడ్డికి లైన్‌క్లియర్ అయినట్లు స్పష్టమవుతోంది.

## పెళ్లకూరు ఎస్ఐగా నాగరాజు బాధ్యతలు స్వీకరణ

పెళ్లకూరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



పెళ్లకూరు ఎస్ఐగా కె.నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన శ్రీకాంత్‌ను విఆర్‌కు పిలవగా, విఆర్‌లో ఉన్న నాగరాజును పెళ్లకూరు ఎస్ఐగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పెళ్లకూరు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. అందరి సమన్వయంతో పనిచేస్తామని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలు నేరుగా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు.

## వెలుగు కార్యాలయం నాగవోలు క్లష్టరులో మళ్లీ విచారణ

దక్కిలి,ఆగష్టు 13,ప్రభాతవార్తః



దక్కిలి మండలం వెలుగు కార్యాలయంకు సంబందించిన నాగవోలు క్లష్టరులో జరిగిన నిధులు గోల్‌మాల్ వ్యవహారంకు సంబంధించి రెండో దఫా సంబంధిత విచారణ అధికారులు శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో విచారణ చేశారు.గతంలో దక్కిలి వెలుగు కార్యాలయంలో జరిగిన అక్రమాలు చోటుచేసుకున్నాయని సమాచారం హక్కు చట్టం మేరకే సమాచారం ఇవ్వాలని ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనరు గద్దల మునెయ్య కోరారు.స్థానిక అధికారులు సమాచారం ఇవ్వకపోవడంతో ఆయన ఉన్నతాధికారులను ఆశ్రయించగా దక్కిలి వెలుగు కార్యాలయం పరిధిలోని సంఘబందాలకు సంబందించి విచారణ పూర్తి చేసి 11మంది వెలుగు సిబ్బందిని సస్పెండ్ చేశారు.ఈవిషయం పొదుపు సంఘాల్లో తీవ్ర చర్చనీయాంశం అయింది.అయితే నాగవోలు క్లష్టరులో పనిచేస్తున్న సీసీ రమేష్ అక్రమాలకు పాల్పడ్డా అతనిపై చర్యలు తీసుకోలేదని,ఇందులో దాగిఉన్న అంశాలపై మళ్లీ విచారణ చేపట్టాలని కొంత మంది తిరుపతి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం తిరుపతి జిల్లాకు చెందిన వెలుగు ప్రాజెక్టు కమ్యూనిటీ ఏరియాకోఆర్డినేటరు తిరుపాల్‌రెడ్డితో కూడిన బృందం దందవోలు,మోపూరు, పలుగోడు,నాగవోలో గ్రామాల్లోని సంఘబందాలకు సంబందించిన లావాదేవీల రికార్డులు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డీఆర్‌డీఏ పీడీ ఆదేశాల మేరకు రికార్డులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విచారణ పూర్తి అయిన అనంతరం విచారణ నివేదికను ప్రాజెక్టు డైరక్టరుకు నివేదికలు ఇస్తామన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సహాయం

గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల యాజమాన్యం విజయవాడ వరద బాధితులకు లక్ష రూపాయిలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కు అందజేశారు. దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల విద్యార్థినిలు విజయవాడ నగర వరద బాధితులకు సేకరించిన దుస్తులను తీసుకు వెళ్తున్న వాహనాన్ని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, దాతలు స్వచ్ఛంద సంస్థలు స్పందించి ఇప్పటి వరకు సుమారు 46 లక్షల రూపాయిలు విరాళాలు అందజేయడం జరిగిందని ఇంకా కూడా దాతలు విరాళాలు అందజేసేందుకు సముఖంగా ఉన్నారని తెలిపారు.డిఆర్‌డబ్ల్యూ కళాశాల యాజమాన్యం లక్ష రూపాయిల విరాళం ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. వరద బాధితులకు దుస్తులు అందజేసేందుకు విద్యా ర్థినీలు ప్రధానంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తీసుకున్న చొరవ అభినందనీ యమన్నారు. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు గూడూరు నియోజకవర్గంలోని దాతలు ముం దుకు వస్తారని నిరూపిం చగలిగారని అన్నారు.

## చేయూత అందించేందుకు ముందుకొస్తున్న సంస్థలు, పార్టీల నేతలు



గూడూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

విజయవాడ వరద బాధితులకు చేయూత అందించేందుకు పలు సంస్థలు, పార్టీల నేతలు ముందుకొస్తున్నారు. ఈ సందర్భంగా గూడూరుకు చెందిన శ్రీ ఫ్యాషన్స్ అధినేత మమత, విజయవాడ నగరంలో ప్రజలకు దుస్తులు పంపిణీ చేశారు. గూడూరు పట్టణానికి చెందిన శ్రీ ఫ్యాషన్స్ అధినేత మమత విజయవాడలోని వరదలు సంభవించిన ప్రాంతాల్లో పర్యటించారు. గూడూరు తదితర ప్రాంతాల్లో సేకరించిన వివిధ రకాల దుస్తులతో పాటు శ్రీ ఫ్యాషన్స్ తరపున కొనుగోలు చేసిన నూతన దుస్తులు కలిపి విజయవాడ వరద ప్రాంతాల్లోని నిరాశ్రయులకు అందజేశారు. అక్కడి వారితో ఆమె మాట్లాడుతూ ఈస oదర్భంగా శ్రీ ఫ్యాషన్స్ అధినేత మమత మాట్లాడుతూ వరద బాధితులకు చేతనైన సాయం చేసేందుకు విజయవాడకు రావడం జరిగిందన్నారు. ఇటీవల సంభవించిన విపత్తు కారణంగా విజయవాడలోని అనేక ప్రాంతాలు వరద నీటిలో మునిగిపోవడంతో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డారని, తీరని నష్టాన్ని మిగిల్చాయని తెలిపారు. ఇక్కడి పరిస్థితులు చూస్తుంటే మనసు చలించవేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు వెయ్యి కుటుంబాలకు దుస్తులు అందజేయడమే లక్ష్యంగా తాము చర్యలు తీసుకున్నామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సూళ్ళూరుపేటకు చెందిన అపర్ణ, నెల్లూరుకు చెందిన మానస తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కోత

వెంకటగిరి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

పట్టణంలోని 132 కెవి సబ్ స్టేషన్‌లో రెండవ శనివారం మరమ్మత్తుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వెంకటగిరి టౌన్, వెంకటగిరి రూరల్, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో విద్యుత్ శాఖ డీఈఈ ముని రవిచంద్ర నేడొక ప్రకటనలో తెలిపారు. రైతులు వినియోగదారులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## స్వచ్ఛతా హి సేవ 2024ను జయప్రదం చేయండి

బాలాయపల్లి సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ నెల రెండో తేదీ వరకు దొరబాబు స్వచ్ఛతహి సేవ 2024 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడివో వినీల్ కుమార్ తెలిపారు. 17వ తేదీ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా 5 కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ రెండవ తేది వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలని కోరారు.

## ఉపాధి పనులు యంత్రాలతో చేస్తున్నారని పిడికి ఫిర్యాదు

బాలాయపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

సుబ్రమణ్యం గ్రామంలో పంట కాలువ ఉపాధి పనులను యంత్రాలతో చేస్తుండడంతో ఉపాధి హామీ పిడి శ్రీనివాస ప్రసాద్‌కు కొంతమంది గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. పిడి శ్రీనివాస ప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామానికి వచ్చి యంత్రాలతో చేస్తున్న పనులను ఏపిడి వరప్రసాద్ ఆపించారు. యంత్రాలతో ఉపాధి పనులు చేస్తే చర్యలు తప్పవని ఏపిడి వరప్రసాద్ హెచ్చరించారు. మేట్ ప్రసాద్‌ను తొలగించాలని ఏపివో మృత్యుంజయరావును ఏపిడి వరప్రసాద్ ఆదేశించారు.

## కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకోండి

బాలాయపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కొత్త సామాజిక పింఛన్ల మంజూరుకు అక్టోబర్ నుంచి అర్హులైన వారి నుంచి సచివాలయంలో దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంపిడివో డిజె వినీల్ కుమార్ తెలిపారు. కొత్త పింఛన్ల దరఖాస్తులు స్వీకరించిన 60 రోజుల్లోగా పరిశీలించి ఉన్నతాధికారులకు పంపుతామని వారి నుండి మంజూరు వస్తాయని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## స్వఛ్ఛత హి సేవ కార్యక్రమం పై జూమ్ మీటింగ్

వాకాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



స్వఛ్ఛత హి సేవ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా మాట్లా డారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలోని ఇన్చార్జి ఎంపిడివో మనోహర్ గౌడ్, తహశీల్దార్ రామయ్య, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. జూమ్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వఛ్ఛత హీ సేవా కార్యక్రమం ద్వారా ఈ నెల 17 నుండి అక్టోబర్ ఒకటో తేది వరకు జరిగే కార్యక్రమం పై మాట్లాడారు.

## సెయింట్ పాల్స్ 20 వేలు రూపాయిలు అందజేత

వాకాడు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

వాకాడులోని సెయింట్ పాల్స్ కరస్పాండెంట్ సుమంత్ 20 వేలు రూఎపాయిలు సిఎం రిలీఫ్ ఫండ్‌కి అసోసియేషన్ ద్వారా అందజేశారు. శుక్రవారం వాకాడులోని కరస్పాండెంట్ సుమంత్ మాట్లాడుతూ ఇటీవల విజయవాడలోని అకాల వర్షాలకు వరదలు, వాగులు పొంగి అతలాకుతలమైన విజయవాడలోని వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అన్ ఎయిడెడ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ గూడూరు ప్రెసిడెంట్ పవన్ కుమార్ అప్పుసమ్మలకు తన వంతు 20 వేల రూపాయిలు అందజేయడం జరిగిందని సెయింట్ పాల్స్ కరస్పాండెంట్ సుమంత్ కుమార్ తెలిపారు.

## ఏటీఎం మిషన్ వద్ద నగదు చోరీ



చిల్లకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసి ఉన్న ఏటిఎం మిషన్‌లో నగదును వేయడానికి వచ్చిన ఓ వ్యక్తి మోసపోయాడు. చిల్లకూరు మిక్స్ కాలనీకి చెందిన సచాల చిరంజీవి అనే యువకుడు చిపరకట్లు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. అయితే మంగళవారం చీపురు కట్టలకు సంబంధించిన నగదును అన్న చిరంజీవి తమ్ముడు అకౌంట్‌లో 45 వేల రూపాయలు వేసేందుకు వెళ్ళగా అక్కడే ఉన్న ఘరానా మోసగాడు ఏటీఎం మెషిన్‌లో డబ్బులు వేస్తానని చెప్పి చిరంజీవి వద్ద నుంచి తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. మోసపోయి బాధితుడు చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామన్నారు.

